విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం

విశాలాంధ్ర-మచిలీపట్నం : వచ్చే ఏడాది 2024లో జరగనున్న లోక్ సభ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలలో వివిధ అంశాలలో సమర్థవంతంగా ఎన్నికల విధుల పర్యవేక్షణకు 16 మంది నోడల్ అధికారులను నియమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బుధ వారం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలు(స్వీప్) నిర్వహణకు నోడల్ అధికారిగా జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, వారికి సహాయకులుగా, ఈఆర్వోలు, ఏఈఆర్వోల సమన్వయ విధులు జిల్లా సహకార శాఖ అధికారి వివి ఫణికుమార్, జిల్లా వృత్తి విద్యాధికారి బి ఎస్ ఆర్ వి ప్రసాద్ నిర్వహించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతలు, నిఘా పర్యవేక్షణ, భద్రతా ప్రణాళిక నోడల్ అధికారిగా జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, వారికి సమన్వయ అధికారులుగా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఏ శ్రీధర్, అదనపు పోలీసు అధికారి ఆర్ శ్రీహరిబాబులను నియమించారు. ఓటర్ల జాబితా తయారీ ఈఆర్ఓ లతో సమన్వయ నోడల్ అధికారిగా డి ఆర్ ఓ పెద్ది రోజాను, మాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జెడ్పీ ఉప ముఖ్యకార్య నిర్వహణ అధికారి ఏ శ్రీనివాసరావు,, వారికి సమన్వయ అధికారులుగా జిల్లా ఖజానా లెక్కల అధికారి ఎస్ రవికుమార్, ఎన్ఐసి జిల్లా ఇన్ఫర్మేటిక్స్ అధికారి ఫణి కృష్ణను నియమించారు. పోలింగ్ అధికారులు సిబ్బందికి శిక్షణ నిచ్చే నోడల్ అధికారిగా డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, పోలింగ్ సామాగ్రి నిర్వహణకు మూడవ అధికారిగా జిల్లా పరిశ్రమల అధికారి ఆర్. వెంకట్రావు, రవాణా నిర్వహణ నోడల్ అధికారిగా జిల్లా రవాణా అధికారి ఎం పురేంద్ర, జిల్లా ప్రజా రవాణా అధికారి (ఏపీఎస్ఆర్టీసీ) ఏ. వాణిశ్రీ, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్. శ్రీనివాసరావు, కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, ఐటీ నిర్వహణ నోడల్ అధికారిగా జిల్లా ఇన్ఫర్మేటిక్స్ అధికారి (ఎన్ఐసి) ఫణి కృష్ణ, ఈవీఎంల నిర్వహణ మోడల్ అధికారిగా జిల్లా పంచాయతీ అధికారి ఎస్ వి నాగేశ్వర్ నాయక్, సమన్వయ అధికారిగా జిల్లా ఇన్ఫర్మేటిక్స్ అధికారి (ఎన్ ఐ సి)ఫణి కృష్ణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎం సి సి) నోడల అధికారిగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి జ్యోతి బసును, ఓటరు హెల్ప్ లైన్ నిర్వహణకు నోడల్ అధికారిగా జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి కె అప్పారావు, ఎన్నికల పరిశీలకుల కార్యక్రమాల సమన్వయ విధుల నోడల్ అధికారిగా డ్వామా పిడి జీవి సూర్యనారాయణ ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కృత్తివెన్ను పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర-కృత్తివెన్ను : బందరు డీఎస్పీ వై మాధవరెడ్డి బుధవారం కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశానుసారం సాధారణ తనిఖీలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు డీఎస్పీ తెలిపారు. స్టేషన్లో నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. అనంతరం బందరు రూరల్ సిఐ హబీబ్ భాషా తొ కలిసి ఎస్సై గణేష్ కుమార్ తో కలసి స్థానిక పరిస్థితులపై చర్చించారు. కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రతిభగల విద్యార్థినికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మచిలీపట్నం : కృష్ణాజిల్లా మచిలీపట్నం నాయనీ గాంధీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదుకు చెందిన మాదిరెడ్డి జగన్నాథరావు చారిటబుల్ ట్రస్టు ద్వారా మచిలీపట్నం చెందిన అయి నాలా లక్ష్మణరావు కుమార్తె అయినాల హరిని. బీటెక్కు మొదటి సంవత్సరంవిద్యార్థిని కి 25 వేల రూపాయలు ఉపకార వేతనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం ట్రస్టు బాధ్యులు నాయిని లక్ష్మణ గాంధీ విజయవాడ ఇమ్మానేని కృష్ణ ప్రసాద్. స్పందన చారిటబుల్ ట్రస్ట్ ,అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే సంఘం తరఫున ఆర్థిక సహాయం నిరంతరం అంతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంకాల వెంకట సుబ్బారావు (తాతబాబు), వందంశెట్టి రామ్మోహన్రావు (రాము), మాదిరెడ్డి వీరబాబు, మాదిరెడ్డి రమేష్,కోకా మహేష్ ,నాయని కాంతామణి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన చిలకలపూడి పాండురంగ స్వామి ఉత్సవాలు

విశాలాంధ్ర-మచిలీ పట్నం : వైసీపీ యువ నాయకుడు పేర్ని కృష్ణ మూర్తి (కిట్టు) నగర మేయర్ చిటికిన వెంకటే శ్వరమ్మ లు పాండురంగడుకు బుధవారం పట్టు వస్త్రాలను సమర్పించారు. మేళతాళాలతో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పణ సమయంలో వేలాది మంది భక్తులు పాల్గొనడం జరిగింది. పట్టువస్త్రాలు సమర్పించిన తర్వాత స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న పేర్ని కృష్ణమూర్తి, మేయర్ వెంకటేశ్వరమ్మ లు మాట్లాడుతూ మచిలీపట్నానికే కాకా ఆంధ్ర రాష్ట్ర మొత్తానికి చిలకలపూడి పాండురంగడు మహత్యము తెలుసునని, కార్తీక మాసంలో వచ్చే ఈ ఉత్సవాలను తిలకించేందుకు స్థానికులే కాకుండా జిల్లా నలుమూలల తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడికి విచ్చేయడం జరుగుతుందని వారు వెల్లడించారు.పేర్ని కృష్ణమూర్తి , మేయర్. ఉత్సవ ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి , శీలం భారతి, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-ఘంటశాల: మండల పరిధిలోని శ్రీకాకుళం హైస్కూల్లో చదువుతున్న తెలుగురావుపాలెం గ్రామానికి చెందిన పైడపాములు అక్షయ జాతీయ స్థాయిలో జరిగే సాఫ్ట్‌బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరుపున ప్రాతినిథ్యం వహించటం ఎంతో హర్షణీయమనీ ప్రధానోపాధ్యాయులు అమ్మిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి అన్నారు. అనంతరం ప్రదానోపాధ్యాయులు మాట్లాడుతూ 18,19,20 వ తేదీలలో గుంటూరు జిల్లా వెనిగండ్లలో నిర్వహించే సాఫ్ట్‌బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరుపున ప్రాతినిథ్యం వహిస్తుందన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చత్తీస్‌ఘడ్‌లో నిర్వహించే సాఫ్ట్‌బాల్ పోటీలలో ఏ.పి. తరుపున అక్షయ ప్రాతినిథ్యం వహిస్తుందనీ, కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా ప్రావీణ్యం ఉండాలనీ అక్షయ మరిన్నీ క్రీడల్లో పాల్గొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ ఆకాంక్షించారు. అక్షయకు తర్ఫీజు ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ బడే వెంకటేశ్వరరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ తోడేటి సుధీర్, తెలుగురావుపాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్‌బాబు, శ్రీకాకుళం సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, స్థానిక యం.పి.టి.సి. తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), యం.పి.డి.ఓ చినరాట్నాలు, ఉపాధ్యాయా, ఉపాధ్యాయేతన సిబ్బంది తదితరులు అక్షయను ఆశీర్వదించారు. ముందుగా అక్షయ తండ్రి పైడిపాముల ఆనంద్‌ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఇంటివద్దకే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సగర్వంగా ప్రతి ఇంటికి వెళ్ళగలుగుతున్నామని ఎమ్మెల్యే కైలేఅనిల్ కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలంలోని కోసూరు గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఇళ్ళ ముంగిటికే పాలన తీసుకువచ్చారని వివరిస్తూ లబ్ధిదారుల అర్హతనే ప్రామాణికంగా తీసుకుని పార్టీలు ,రాజకీయాలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగు నింపారని కొనియాడారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆయనకు అండగా నిలిచి ఆశీర్వదించి మరింత మంచి చేసేందుకు అవకాశం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు గ్రామస్థాయి మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మనోధైర్యంతో చదువులో రాణించాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : విద్యార్థిని విద్యార్థులు చదువులో రాణించేందుకు, మనోధైర్యం, ఆత్మవిశ్వాసం పొందేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని విజయ క్రాంతి కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివరామ ప్రసాద్ పేర్కొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 2023-2024 నవంబర్లో నిర్వహించిన గేమ్స్ లో చల్లపల్లి విజయ క్రాంతి జూనియర్ కాలేజ్ లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చింతల మహేంద్ర నెట్ బాల్ లో కృష్ణా జిల్లా జట్టులో ఆడి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ ను, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జనుముల ప్రబోధ్ కుమార్ సాఫ్ట్ బాల్ లో కృష్ణా జిల్లా జట్టు లో ఆడి తృతీయ స్థానంలో నిలిచి బ్రౌన్ మెడల్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివరామ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శివరామ ప్రసాద్, కళాశాల పిఈటి ప్రేమ్ బాబు, ఇతర అధ్యాపక బృందం వారిని ప్రత్యేకంగా అభినందించారు.

అవినీతి అంతస్తులు!

-టౌన్‌ప్లానింగ్ అధికారుల కనుసన్నల్లో అక్రమ నిర్మాణాలు
-అలంకార ప్రాయంగా మారిన సచివాలయాలు
-పట్టించుకునే నాదుడేలేడు.. కార్పొరేషన్‌కి భారీ గండి
-పరిశీలించి చర్యలు తీసుకుంటాం-సీపీ

ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు పట్టణ సంస్కరణల పేరుతో నగర పాలక సంస్థల్లో చెత్త, ఆస్తి, డ్రెయినేజీ, నీటి ఛార్జీలు పెంచి ప్రజల ముక్కు పిండి మరీ వసూలు చేస్తోంది. మరో వైపు విజయవాడ నగరంలో అధికార పార్టీ ప్రజా ప్రతినిదులు, నగర పాలక సంస్థ అధికారులు కుమ్మక్కై అనధికార భవన నిర్మాణాలు ప్రోత్సహిస్తూ తమ జేబులు నింపుకుంటూ వీఎంసీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ఆయా నిర్మాణాలపై ఆ విభాగం ఉన్నతాధికారులకు, వీఎంసీ ఫిర్యాదుల విభాగానికి, కమిషనర్ వాట్సాప్ నెంబర్‌కు ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోకపోవటం విశేషం.

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకుంటున్న సంబంధిత అధికారులు కార్పొరేషన్ ఆదాయా నికి నష్టం కలిగించే అనధికారిక బవన నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకోకపోవటం పట్టణ ప్రణాళిక విభాగంలో పరిపాటిగా మారింది. దీంతో నగరంలో అనధికారిక భవన నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్నాయి. ప్లాన్ లేకుండా జరుగుతున్న అవినీతి అంతస్తులపై చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవటంతో టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సంబంధిత అధికారుల అండదండలతో అనధికార భవన నిర్మాణాలు చెలరేగిపోతున్నాయి. అధికారులకు ముడుపులు చెల్లించి దర్జాగా ప్లాన్ లేకుండా అదనపు ఫ్లోర్లు నిర్మిస్తున్నారు. దీంతో కార్పొరేషన్‌కు రావాల్సిన ఆదాయం అక్ర మార్కుల జేబుల్లోకి వెళుతోంది. ఫలితంగా నగరాభివృద్ధి కుంటుపడుతోంది. నిత్యం రద్దీగా ఉండే గాంధీనగర్, కస్తూరిభాయిపేట, లబ్బీపేట, బాలాజీనగర్‌లో తదితర ప్రాంతాల్లో అనధికార భవన నిర్మాణాలు యధేచ్ఛగా జరుగుతున్నట్లు సమాచారం. వీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతిని అరికడితే ప్రజలపై పన్నులు భారాలు వేయాల్సిన అవసరం ఉండదని పలువురు అభిప్రాయం.

కస్తూరిబాయిపేట పుష్ప హోటల్ రోడ్డులో నిర్మిస్తున్న అనధికారిక అంతస్తు

గాంధీనగర్ కరీం హోటల్ సెంటర్‌లో నిర్మిస్తున్న భవనం

అనధికారిక నిర్మాణాలు ఇలా..

గాంధీనగర్ ఎస్ఆర్‌పీ రోడ్డులో కరీం హోటల్ సెంటర్ సమీపంలో భవన యజమాని తన గ్రౌండ్+ఫస్ట్ ఫ్లోర్ కలిగిన పాత భవనంపై రెండవ అంతస్తుకు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ నుంచి అనుమతులు తీసుకుని దానిపై అనధికారికంగా మరో ఫ్లోర్ నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. దీనిపై ఆ విభాగం అధికారులు, కమిషనర్‌కు ఫిర్యాదులు వెళ్ళినా చర్యలు తీసుకున్న నాధుడులేడని ఫిర్యాదు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం జనసాంద్రత అధికంగా ఉండే కస్తూరిభాయి పేటలోని పుష్ప హోటల్ రోడ్డులో ఓ ఆసుపత్రి భవనంపై కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అనధికారిక ఫ్లోర్ నిర్మిస్తున్నారు. ఈ భవనం ఆసుపత్రి కావటం వల్ల ప్లాన్ లేకుండా ఫ్లోర్ నిర్మించటం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు భాద్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు ముందుగానే మేల్కొని పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లబ్బీపేట మసీదు వీధిలో, బాలాజీ నగర్ సత్యనారాయణ నగర్ 2వ రోడ్డులో కార్పొరేషన్ నుంచి ఎలాంటి ప్లాన్ తీసుకోకుండా అదనపు ఫ్లోర్ నిర్మిస్తున్నారు. ఆయా నిర్మాణాలను అడ్డుకుని నగర పాలక సంస్థకు ఆదాయాన్ని సమకూర్చాలని, ప్రమాదం వాటిల్లే భవన నిర్మాణాలను తొలిగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మరి అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం-సిటి ప్లానర్

గాంధీనగర్, కస్తూరిబాయి పేట, లబ్బీపేట, బాలాజీనగర్‌లో జరుగుతున్న అనధికార భవన నిర్మాణాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక సిటీ ప్లానర్ ప్రసాద్ విశాలాంధ్ర ప్రతినిదికి తెలిపారు.

రైతులను కుంగతీసిన అకాలవర్షం

వర్షానికి తడవకుండాధాన్యంపై పరదాలు కప్పుకున్న రైతులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో బుధవారం ఉదయం కురిసిన వర్షం తో రైతులు కుదేలైనారు. దీనితో ప్రధాన రహదారులపై ఆరపెట్టుకున్న ధాన్యం తడవకుండా పరజాలు కప్పుకుని తాత్కాలిక ఉపశమనం పొందారు. మండలంలోని పలు ప్రాంతాలలో యాంత్రీకరణ పద్ధతిన కోత కోసి నూర్పిడి కూడా చేయించుకున్నారు. ఈ దశలో ఇంట్లో వద్ద ఖాళీ ప్రదేశాలతో పాటు ప్రధాన రహదారిపై కూడా ఆ ధాన్యాన్ని ఆరబెట్టుకున్నారు. ఒకానొక దశలో కొంతమంది రైతులు కాటా వేయించి సంచుల్లోకి ఎత్తగా మరి కొంతమంది రైతులు రహదారుల పక్కనే ఆరపోసుకున్నారు. ఈ నేపథ్యంలో వర్ష సూచనలు కనబడడంతో పూర్తిస్థాయిలో పరజాలుకప్పుకొని ఆరబెట్టుకున్న ధాన్యం తడవకుండా చూసుకున్నారు. కొంతసేపు ఎండ మరి కొంతసేపు మబ్బులతో దోబూచులాడుతూప్రకృతి రైతులను ఏడిపించడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో నివఘ్నమైనారు. రైతులతో పాటు కౌలు రైతుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఈ విధంగా మసాబు ఎన్నాళ్ళు ఉంటుందో తెలియక రైతులు గురి అయినారు. అయ్యంకి పెడసనగల్లు, చినముత్తేవి కారకంపాడు, పెదపూడి కూచిపూడి, భట్లపెనుమర్రు, మొవ్వ, పెదముత్తేవి, అవురిపూడి తదితర ప్రాంతాలలో యంత్రాలతో కోతకోయగా, కూచిపూడి, మొవ్వ, భట్లపెనుమర్రు తదితర ప్రాంతాలలో చెదురు మదూఉరుగా కూలీలతో కోయించుకొని పనల మీద ఉన్నాయి. ఏది ఏమైనా వ్యవసాయం చేసుకునే రైతులను ప్రకృతి పగబట్టి వణికించటంతో ఆందోళనలో కొనసాగుతోంది.

పంట పొలాలు నేలపాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివిసీమలోని పంట పోలాలు నేల పాలౌతున్నాయి. వరుణ దేవుడు అవసరం అయిన సమయంలో కురవకపోవడం, అవసరం లేని సమయంలో పంట చేతికి వచ్చే తరుణంలో కురవడంతో పంట పోలాలు నేల పాలౌతున్నాయి. గత రెండు రోజుల నుండి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి చెదురుమొదురు వర్షాలు పడుతుండటంతో పంట పోలాలు అన్నీ పాలు పోసుకునే దశలో ఉండుట వలన ఈ వర్షాల వలన తప్పలుగా మారే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. దివిసీమ రైతాంగం అతివృష్టి లేక అనావృష్టికి గురై నష్టపోతూనే ఉన్నారు. సెప్టెంబర్ 4 వ వారం అక్టోబర్ నెలల్లో దివి రైతాంగం కాలువ చివరి భూములకు సాగు నీటి కోసం రాత్రి పగలు తేడా లేకుండా అహర్నిసలు కష్టపడినప్పటికి ఫలితం శూన్యం అయ్యింది. ప్రస్తుతం పడుతున్న వర్షం ఆ సమయంలో పడి ఉన్నట్లయితే దివి రైతాంగానికి ఎంతో లాభం చేకూరేది. నేడు పడుతున్న వర్షం మాత్రం దివి రైతాంగానికి తీవ్ర నష్టం చూపిస్తుంది.

మద్యం మత్తు-బాలల భవిష్యత్తు చిత్తు

విశాలాంధ్ర-పమిడిముక్కల: నేటి సమాజంలో విద్యార్థులు దేవాలయం లాంటి విద్యాలయాల్లో మంచి ప్రవర్తన కలిగి ఉండాలని మద్యానికి,మారకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తు అంధకారం (చిత్తు) చేసుకోవద్దని తల్లిదండ్రులు కు శోక సముద్రం చేయవద్దని పమిడిముక్కల సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు హితోపదేశం చేశారు. బుధవారం తాడంకి ఉన్నత పాఠ శాలలో విద్యార్థులకు మారకద్రవ్యాలకు మద్యానికి అలవాటు చేసుకోకూడదని అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఆడపిల్లలు కి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు.ఏ సమయములైన ఆపద వచ్చినా పాఠశాల లో ఉపాధ్యాయులు కి తల్లిదండ్రులు గాని పోలీసు సహాయం కోరవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై.శివ నాగ ప్రసాద్ , ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి : ఎంపీపీ చినబాబు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతుల వద్ద ఉన్న దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బంటుమిల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు వెలివెల చినబాబు అన్నారు .మల్లేశ్వరం మార్కెట్ యార్డు వద్దవున్న రైతుభరోసా కేంద్రాన్ని బుదవారం ఎంపిపి వెలివెల చినబాబు సందర్శించి ధాన్యం కొనుగోలు విషయమై కేంద్ర అధికారులను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా ఎంపిపి చినబాబు మాట్లాడుతూ బంటుమిల్లి మండలంలో ధాన్యం వరికోతలు ముమ్మరమయ్యాయని ,గత మూడురోజుల నుండి చిరుజల్లులతో వాతావరణ పరిస్థితులు మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి శివ రామకృష్ణ ,రైతులు ,రైతుభరోసా కేంద్ర సిబ్బంది పాల్గోన్నారు.

ఎయిడ్స్ వారిని చులకన చేయొద్దు

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ సహకారంతో బుధవారం వేములమల సచివాలయంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింకు వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో అద్వాకసి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ బి రాకేష్ మాట్లాడుతూ హెచ్ఐవి అంటువ్యాధని, ఇది సోకిన రోగులు ఏ. ఆర్. టి మందులు వాడి జీవిత కాలాన్ని పంచుకోవచ్చు అని పేర్కొన్నారు. 2017 చట్టంప్రకారం హెచ్ఐవి సోకిన వారిని చులకనగా చూడటం కానీ హేళన చేయడం కానీ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1097 కి కాల్ చేసి ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ గ్రేడ్ ఫైవ్ కార్యదర్శి జన్ను దేవచంద్రరావు, డిజిటల్ అసిస్టెంట్ జి శివ చైతన్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సిహెచ్ అవినాష్, ఏఎన్ఎం (సి ఎల్ డబ్ల్యూ) సిహెచ్ తాయారమ్మ పాల్గొన్నారు.

బౌద్ధ మంత్రోచ్ఛరణతో గృహ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-ఘంటసాల: ఘంటసాల లో ప్రవాస భారతీయుడు గొర్రెపాటి రంగనాథ బాబు స్వగృహం, భూమి పూజ బౌద్ధ గురువు దమ్మదజ పూజ్య బంతేజీ ఆధ్వర్యంలో బౌద్ధ మంత్రోచ్ఛరణతో బుధవారం నిర్వహించారు. ప్రాచీన కాలంలో బౌద్ధం ఘంటసాల పరిసర ప్రాంతాల్లో విరాజిల్లింది ఘంటసాల పరిసర ప్రాంతాలలో బౌద్ధ శిల్ప కళాఖండాలను ఒకచోట చేర్చి ఘంటసాల లో 2006లో బౌద్ధ మ్యూజియంలో భద్రపరిచారు. నాలుగు దశాబ్దాలుగా ఎన్నారై రంగనాథ బాబు అమెరికాలో ఉంటున్నప్పటికీ ప్రతి ఏటా పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేసేందుకు స్వయంగా ఘంటసాల విచ్చేస్తుంటారు. ఘంటసాల పూర్వ వైభవంగా బౌద్ధంను స్మరించుకుంటూ ఎన్నారై రంగనాథ బాబు స్వగృహం శంకుస్థాపనకు బౌద్ధ ఆచారాలతో బౌద్ధ గురువు బంతేజీ ఆధ్వర్యంలో పూజలు చేయటం గొప్ప విశేషం. ఎన్నారై రంగనాథ బాబు కు బౌద్ధమతం అంటే ప్రత్యేకమైన ప్రార్థన పూర్వకమైన గౌరవభావం. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు బండి పరత్పరరావు, గొర్రెపాటి విద్యా ట్రస్ట్ ప్రతినిధులు గొర్రెపాటి చంద్రశేఖర రావు, కొండపల్లి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'ఆడుదాం ఆంధ్ర'పై అవగాహన

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఆడుదాం ఆంధ్ర పై సచివాలయాల పరిధిలో క్రికెట్, షటిల్, వాలీబాల్, తదితర ఆటలు ఆడించటానికి మండల కేంద్రమైన పెదపారుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్డు వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి రెండు రోజులపాటు అవగాహన కల్పించినట్లు ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి బుధవారం తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ డిసెంబర్ 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు సచివాలయాల పరిధిలో, 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు మండల స్థాయిలో, జనవరి మొదటి వారంలో నియోజకవర్గస్థాయిలో ఆయా ఆటలు ఆడించటానికి సచివాలయాల పరిధిలో 15 సంవత్సరాలు నిండిన యువతి యువకులను నమోదు చేసుకోవాలని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ ఇన్చార్జి అప్పికట్ల జవహర్ బాబు, చోరగుడి పాఠశాల పిడి రమణారావు, యలమర్రు పిడి సోమేశ్వరరావు, పెదపారుపూడి పీడీ కిరణ్, వెంట్రప్రగడ పీడి రాంబాబు, వానపాముల పీడి అనిల్, దోసపాడు పీడి సునీత, హెచ్ఎం భవాని, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సమస్యల పరిష్కారానికి సమ్మె

విశాలాంధ్ర-కూచిపూడి : అంగన్వాడీ సిబ్బంది వేతనాలు పెంపు, గ్రాడ్యుటీ ,పెన్షన్ అమలు తదితర సమస్యల పరిష్కారం కోసం డిసెంబరు 8 నుంచి నిర్వహించే నిరవధిక సమ్మెకు సంబంధించిన నోటీసులు అంగన్వాడీ సిబ్బంది బుధవారం మొవ్వ సిడిపిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు అనుబంధ అంగన్వాడీ యూనియన్ సిబ్బంది పాల్గొని అందజేశారు.

ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత

విశాలాంధ్ర-చల్లపల్లి : జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నాబార్డ్ సౌజన్యంతో జరుగుతున్న ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాల్లో భాగంగా బుధవారం చల్లపల్లి మండలం మంగళాపురం సొసైటీ ఆవరణలో కళాజాత కార్యక్రమం జరిగింది. కీర్తన కల్చరల్ సొసైటీ కళాకారులు తమ కళాజాత ప్రదర్శన ద్వారా పొదుపు ఖాతాల ఆవశ్యకత.. తదితర అంశాలపై ప్రచారాన్ని నిర్వహించారు. సొసైటీ ఛైర్పర్సన్ పేరం నాగిరెడ్డి, సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, డైరెక్టర్ కాళంగి ఆదిలక్ష్మి, కుందుర్తి కమలాకరరావు తదితరులు పాల్గొన్నారు

'25 ముఖచిత్రాల నాట్య కళాకారుల సంపుటి' ఆవిష్కరణ

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్యకళా పీఠం లోని శ్రీ బాలా త్రిపుర సుందరి గ్రంథాలయంలో బుధవారం"25 పుస్తకాల ముఖచిత్రాలతో కూడిన కూచిపూడి నాట్యం.. అధ్యయనం"పుస్తకాన్ని ఆవిష్కరించారు. సాహితీ వేత్త.కణ్వ పురి పాండు రంగ విఠల్,(వేములమడ) రూపొందించిన ఈ గ్రంథాన్ని నాట్య కర్తలలో ఒకరైన యాజ్ఞవల్క్య మహర్షి జయంతి సందర్భంగా కళా పీఠం ప్రధాన చార్యులు కళా రత్న డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రిఆవిష్కరించితొలి కాపీని గ్రంథాలయ అధికారి ఏలేశ్వరపు వెంకటేశ్వర ఫణి కుమార్ కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళారత్నడాక్టర్ వేదాంతంరాధేశ్యామ్, శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్ ప్రదానోపాద్యాయులు నెమ్మాని శేషసాయి కుమార్, నాట్య కళా పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యేలేశ్వరపు శ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్స్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గాభవాని , పసుమర్తి హరనాధ శాస్త్రి, కళా పీఠం విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు అందజేత

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక ధనియాలపేటలోని ప్రణవాశ్రమంలో చింత పాండురంగారావు ట్రస్టుచే విద్యార్థులకు అవసరమైన సబ్బులు, టూత్ బ్రష్‌లు, పేస్ట్‌లు, తువ్వాలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చింత రమకృష్ణ మాట్లాడుతూ సిపిఆర్ ట్రస్ట్ ద్వార సేవా కార్యక్రమం చేయడం అనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఇంచార్జ్ వేణు తదితరులు పాల్గొన్నారు.

మంచికి మారుపేరు వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మంచికి మారుపేరు ఎలిసి వెంకటేశ్వరరావు అని పలువురు వక్తలు కొనియాడారు. మండలంలోని వానపాముల గ్రామం మాజీ సర్పంచ్ ఎలిసి దేవిడ్ రాజు తండ్రి ఎలిసి వెంకటేశ్వరరావు మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ బీసీ విభాగం నాయకుడు దానబోయిన వెంకటనారాయణ, పెదపారుపూడి ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, నాయకులు గోగం రామారావు, జాజుల రమేష్, మండల, గ్రామల నాయకులు కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొని మృతుని కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు.

గన్నవరం ట్రాఫిక్ ఎస్ఐగా ప్రసాదరావు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ ఎస్ఐ గా బుధవారం ఆర్ ప్రసాద్‌రావు పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో. ప్రసాదరావు పెడన ఎస్సైగా పనిచేశారు. మొన్నటి వరకు గన్నవరం ట్రాఫిక్ ఎస్ఐగా పనిచేసిన హనుమంతరావు పెడనకు బదిలీ అయ్యారు. ప్రసాదరావును పలువురు సిబ్బంది అభినందించారు.

తవ్వారు... వదిలేశారు!

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ వన్ టౌన్ వించిపేటలోని కప్పులవారి వీధిలో సైడు కాలువలు తవ్వి వదిలేశారు. కాలువల్లో మురుగు నీరు పారకపోవడంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. కాలువల్లోనే ఉన్న తాగునీటి పైపులైన్లు తుప్పు పట్టి లీకులు ఏర్పడ్డాయి. దీంతో నీరు కలుషితమై ఇటీవల ప్రజలు వాంతులు, విరేచనాలతో ఇబ్బందులు, ఇతర సమస్యలతో అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో మరమ్మత్తులు పేరిట పది రోజుల క్రితం కాలువలు, వాటి వెంబడి ఉన్న ఇళ్ల మెట్లను కార్పొరేషన్ సిబ్బంది తవ్వారు. ఆ తర్వాత ఇటువైపు కన్నెత్తి చూడలేదు. దీంతో మురుగు మీరు రోడ్లపైకి, కొన్ని ఇళ్లలోకి చేరుతోంది. అదేసమయంలో మెట్లు తవ్వేయడంతో పిల్లలు, వృద్ధులు తమ ఇళ్లలోకి వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారు. వెంటనే కార్పొరేషన్ సిబ్బంది కాలువల పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఇది కూల్చివేతల ప్రభుత్వం

పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు సుఖాసి కిరణ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇది కూల్చివేతల ప్రభుత్వమని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు సుఖాసి కిరణ్ అన్నారు. ప్రజావేదిక విధ్వంసానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి సైకో పాలన ఎలా ఉండబోతోందో ప్రజలకు చెప్ప డానికి అధికారంలోకి రాగానే జగన్మోహ న్‌రెడ్డి మొట్టమొదటి పని ప్రజావేదిక కూల్చివేత. కోట్ల విలువైన ప్రజల ఆస్తిని ధ్వంసం చేశారన్నారు. ఆయన బాటలోనే ఆయన ప్రజాప్రతినిధులు కూడా ఉన్నారని చెప్పారు. టీడీపీ కార్పొరేటర్‌గా సుఖాసి సరిత ఉన్నప్పుడు విజయవాడ 51వ డివిజన్ పితాని అప్పలస్వామి వారి వీధిలో కార్పొరేషన్ నిధులతో కొండ ప్రాంత నుంచి వస్తున్న మురుగునీరు, మరో వైపు డివైడర్‌ను మధ్యలో గ్రీనరీ ఏర్పాటు చేశారన్నారు. రోడ్డుకు మధ్యలో డివైడర్ పెట్టి రెండు పక్కల దారి చేసి ఒక్క పక్క వాహనాలు వెళ్లేందుకు, మరో పక్క పార్కింక్ చేసి మధ్యలో గ్రీనరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొండ ప్రాంత ప్రజలకు అప్పట్లో తల్లిపిల్లల ఎక్స్‌ప్రెస్ వాహనం పైదాగా వెళ్లేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు.గర్భిణీలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం ఖాయమన్నారు. కనీస అవగాహన లేకుండా గత ప్రభుత్వంలో నిర్మాణం చేసిన అభివృద్ధి పనులను కూల్చడమే పనికి నేటి కార్పొరేటర్లు ఆయన ముఖ్యమంత్రి బాటలో నడుస్తున్నారన్నారు.

ఓటర్ల తుది జాబితా రూపొందించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రత్యేక సంక్షిప్త సవరణలో భాగంగా నమోదైన దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి దోష రహిత తుది ఓటర్ల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ప్రత్యక్ష సంక్షిప్త సవరణ 2024, గృహ నిర్మాణాలు, జగనన్నకు చెబుదాం, జగనన్న ఆరోగ్య సురక్ష అంశాలపై స్థానిక కలెక్టరేట్ నుండి ఆర్డీవోలు, మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ బుధవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక్ష సంక్షిప్త సవరణ-2024లో భాగంగా అక్టోబర్ 27న విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, సవరణలకు నమోదవుతున్న ఫామ్ 6, 7, 8 ధరఖాస్తులను సంబంధిత అధికారులు ఆయా లాగిన్‌లో పెండింగ్ లేకుండా పరిష్కరించాల న్నారు. ఆయా నియోజకవర్గాల్లో 50 శాతం కన్నా ఎక్కువ పెండెన్సీ ఉన్న బీఎల్‌వోలపై చర్యలు తీసుకొనేందుకు వెనుకాడవద్దన్నారు. ప్రతిరోజూ కొంత సమయాన్ని అధికారులు దరఖాస్తుల పరిష్కారానికి కేటాయించాలన్నారు. స్పెషల్ క్యాంపెయిన్‌లోనే ఆన్‌లైన్, ఆఫ్ లైన్‌లో నమోదవుతున్న పాఠం-6, 7, 8 ధరఖాస్తులను త్వరితగతన పరిష్కరించాలన్నారు. పూర్తి ఆధారాలతోనే ఓటర్ల తొలగింపుకు మరణ ధృవీకరణ తప్పనిసరిగా ఉండాలన్నారు. నియోజకవర్గం నుండి వేరే నియోజకవర్గానికి వలస వెళ్లిన, శాశ్వత వలస వెళ్లిన ఓటర్లు జాబితాను సూక్ష్మ పరిశీలన చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ నిర్దేశించిన విధంగా ఎలక్ట్రోలర్ పాపులేషన్ రేషియో ఉండేలా జాబితా రూపొందించాలని, జనవరి 5న ప్రచురించే జాబితా దోష రహిత తుది ఓటర్ల జాబితాగా ఉండాలన్నారు. నియోజకవర్గాల వారిగా నిర్దేశించిన గృహ నిర్మాణాలను 7 వారాల్లో పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్సులో డీఆర్‌వో నాగేశ్వరరావు, సివిల్ సప్లైస్ డీఎం వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ రజినికుమారి పాల్గొన్నారు.

24న సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కమిటీ సమావేశం

విశాలాంధ్ర-వత్సవాయి: ఈనెల 24వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు పట్టణంలో గల పిల్లలమర్రి వెంకటేశ్వరరావు భవనంలో సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కమిటీ సమావేశం జరుగుతుందని నియోజకవర్గ సహాయ కార్యదర్శి అంబోజి శివాజి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గ కమిటీ సభ్యులు అందరూ తప్పక హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ: విద్యుత్ రంగంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్క రించాలని 1104 యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర నూతన అధ్యక్ష, కార్యదర్శులు సానే కృష్ణయ్య, ఎస్.గోపాలరావు, గౌరవ సలహాదారుగా శోభనాద్రి బుధవారం విద్యుత్ సంస్థల యాజమాన్యాలను మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించా లని కోరారు. ఇంధన ప్రత్యేక కార్యదర్శి, ట్రాన్స్‌కో చైర్మన్, జెన్‌కో ఎండీ, విజిలెన్స్ జేఎండీలతో పాటు ఇతరులను కలిసి సమస్యలను వివరించారు.

జర్నలిస్టులు ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు : కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈ నెల 23వ తేదీ నుండి అందుబాటులో ఉంచనుందని, వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిట షన్ ఉన్న జిల్లాకు చెందిన అర్హులైన జర్నలిస్టులు, జర్నలిస్టుల హౌసింగ్ స్కీమ్ క్రింద ఇంటి స్థలాలను పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఇళ్ల స్థలాల మంజూరు కోసం తమ వివరాలను వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 23వ తేది నుండి ఈ వెబ్ సైట్ 2024 జనవరి 6వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందన్నారు. 45 రోజుల్లోగా ఈ వెబ్ సైట్‌లో అర్హులైన జర్నలిస్టులు సంబంధిత వివరాలతో దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలన్నారు. అక్రిడిటేటెడ్ జర్నలిస్టు లకు కేటాయిస్తున్న ఇళ్ల స్థలం విలువలో 60 శాతం ప్రభుత్వం, 40 శాతం జర్నలిస్టులు చెల్లించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత జర్నలిస్ట్ అక్రిడిటేషన్ వివరా లను, జర్నలిస్ట్‌గా వారి వృత్తి అనుభవాన్ని ప్రాథమి కంగా పరిశీలించి, అర్హులైన జర్నలిస్టుల జాబితా లను కమిషనర్, ఎక్స్ ఆఫీడియో సెక్రటరీ, రాష్ట్ర సమాచార, పౌర సంబందాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు పరిశీలన అనంతరం జిల్లా కమిటీలు నిబంధనల మేరకు జర్నలిస్టుల అర్హతను పరిశీలించి ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు స్థలాలను జిల్లా లోనే గుర్తిస్తారని తెలిపారు. అర్హులైన అక్రిడిటేషన్ జర్న లిస్టులందరూ నిర్ణీత గడువులో ఆన్‌లైన్‌లో (http://ipr.ap.gov.in/login) దరఖాస్తులను నమోదు చేసుకుని ప్రభుత్వం జర్నలిస్టుల సేవలను గుర్తించి ఇస్తున్న సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

సుందరీకరణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరం వర్టికల్ గార్డెన్స్‌తో అత్యత సుందరీకరణ పనుల్లో భాగంగా బెంజ్ సర్కిల్‌లోని ఫ్లైఓవర్ వంతెన 17వ పిల్లర్ వద్ద నుండి రమేష్ హాస్పిటల్ వరకు ఉన్న పిల్లర్లకు గ్రీన్ వర్క్‌కు బుధవారం నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, విజయవాడ తూర్పు నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరం హరితహారంగా అత్యంత సుందరంగా ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేందుకు15వ ఆర్థిక సంఘం నిధులతో 800 మీటర్లు వరకు పచ్చదనాన్ని పెంపొందించేందుకు పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దేవినేని అవినాష్ సహాయ సహకారాలతో అభివృద్ధి చెందుతుందని ప్రత్యేకించి తూర్పు నియోజకవర్గంలో ఉన్న బీఆర్ అంబేద్కర్ పార్క్ పనులు, అధికారుల సమన్వయంతో ప్రభుత్వం నుంచి నిధులను సేకరించి నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ అభివృద్ధి చెందాలని కంకణం కట్టుకున్నారన్నారు. అవినాష్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, మేయర్, కార్పొరేటర్ల సహకారంతో విజయవాడ అభివృద్ధి పరంగా కొత్త రూపం సంతరించుకుంటుందని. నగరం డెవలప్మెంట్ హబ్‌గా మారిందంటే దాని ఘనత మన ముఖ్యమంత్రిదేని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కర్పోరటర్లు రెహానా నాహిద, నిర్మల కుమారి, ప్రవల్లిక, కో-ఆప్టెడ్ మెంబెర్ సయ్యద్ అలీం పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వం పేదలకు వరం : భూక్యా



విశాలాంధ్ర-ఎ కొండూరు : ఎ. కొండూరు మండలం మాధవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అంటే అనే కార్యక్రమం తో పాటు పల్లె నిద్ర కార్యక్రమన్ని గ్రామ సర్పంచ్ కుక్కల వెంకట సీతమ్మ వైకుంఠ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండల వైసీపీ అధ్యక్షుడు జడ్పిటిసి భూక్యా గనియ మాట్లడుతూ ఒక్క మాధవరం గ్రామానికి 18 కోట్లు రూపాయలు ను వివిధ సంక్షేమ పథకాలుకు కర్చు చేశారు అంటే జగన్ అన్న నిబద్ధత ఏంటో అర్థం అవుతుంది అని అన్నారు అర్హులు ఐన ప్రతి ఒక్కరికీ సచివాలయ వ్యవస్థ ద్వారా పెన్షన్ దగ్గర నుండీ రేషన్ కార్డు వరకు ప్రతి ఒక్క పని కూడా ఎంతో నిబ్బతతో నిస్పక్షపతం గా ముఖ్యమంత్రి జగన్ పాలన ఉందని అన్నారు ప్రతి గ్రామ సచివాలయ వాలంటరీలు ఇప్పటివరకు జగన్ ప్రభుత్వం ఎటువంటి సంక్షేమ పథకాలను అందించారో తెలియజేయాలని ఆయన వాలంటీర్లు ను సూచించారు ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో ఏర్పాటు చేసిన గ్రామ వాలంటరీ సచివాలయ సిబ్బంది జగన్ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా ముందుకు వెళ్లాలని జగన్ ను మరల ముఖ్యమంత్రిని చేసే విధంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మారిపోగు అనూష మహేష్ మండలవైసీపీ యూత్ అధ్యక్షులు కాలసాని చెన్నారావు దాసరి సతీష్ ఎం సీతయ్య తేళ్లూరి సురేష్ వజ్రాల బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించొద్దు : సీఐ సురేష్‌రెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించవద్దని విజయవడ వన్ టౌన్ సీఐ సురేష్‌రెడ్డి అన్నారు. బుధవారం వన్‌టౌన్‌లోని సామా రంగం చౌక్, కాళేశ్వరరావు మార్కెట్, రమణయ్య కూల్‌డ్రింక్స్ షాప్, శివాలయవీధిలో తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్‌పాత్‌లు అక్రమించుకొని వివిధ రకములైన వస్తువులు, పండ్లు, ఫలాలు అమ్మడం జరుగుతోందని, దీని వలన ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం కలుగుతోందన్నారు. దుకాణాదారులు రోడ్లపై ఇతర గృహ అవసర వస్తువులను కూడా అమ్మకాలు జరుపుతున్నారని, దుకాణాదారులు తమ వస్తువులను దుకాణంలోనే పెట్టి అమ్మకాలు చేయాలని, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించవద్దని వ్యాపారుస్తులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శంకరరావు, రఘునాథ్, రమ్యశ్రీసత్య, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: కోటికలపూడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. విశాఖ నుండి ఏడుగురుతో బయలుదేరిన టీఎస్ జీఎక్స్ 0753 కారు ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామంలోని రైస్ మిల్ వద్ద ఆగి ఉన్న ఏపీ 39 యు 99 31 గల లారీని ఢీకొనగా కారులో ప్రయాణిస్తున్న ఏడుగురిలో ధర్మతేజ (23), శాంతి కుమార్ (23) లు మృతి చెందగా మిగతా ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు అయితే వీరంతా హైదరాబాద్ లోని సనత్ నగర్ కు చెందిన వారని తెలుస్తుంది. గాయపడిన వారు విజయవాడలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

ప్రాజెక్టులో నీళ్ళు లేకుండా

నీటి సరఫరా ఎలా సాధ్యం..?

మాజీ మంత్రి ఉమాకు ఎమ్మెల్యే వసంత సూటి ప్రశ్న

శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వసంత

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీళ్ళు లేకుండా సాగునీటికి ఎక్కడ మంచినీళ్ళు తెచ్చి ఇవ్వాలని మైలవరం శాసన సభ్యులు వెంకట కృష్ణ ప్రసాద్ ఎద్దేవా చేశారు. రెడ్డిగూడెం మండలం రంగాపురం గ్రామంలో రూ. 21.80లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని రూ. 20.80లక్షల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం భవనాన్ని శాసన సభ్యులు కృష్ణ ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతానికి సాగునీరు అందించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారంటూ ఉమా ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉమా మంత్రిగా ఉన్నప్పుడు వరి పంటలు సోమరిపోతు పంట అంటూ వ్యాఖ్యానించి నీళ్ళు ఇవ్వలేమని ప్రకటించిన ఆయన ఆ మాటలు గుర్తుకు లేవా అంటూ ప్రశ్నించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రంగాపురంగ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామ అభివృద్ధికి 60 లక్షల రూపాయాలను నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నాయకులందరూ సమన్వయంతో ఈ నిధులు ప్రజలకు మౌలిక వసతులు కల్పించటానికి సద్వినియోగం చేయాలని సూచించారు. పనులు కూడా నెల వ్యవదిలోనే పూర్తిచేయాలని ఆదేశించారు. తను చేసింది చెబుతానన్నారు. రంగాపురంగ్రామంలో ప్రజలకు సంక్షేమ పథకాలు నిమిత్తం రూ. 39కోట్లు ను ఇప్పటి వరకు చెల్లించినట్లు వెల్లడించారు. దేవినేని ఉమా అనే సన్నాసికి దమ్ముంటే ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న పదేళ్ళలో ప్రజలకు ఎం చేశాడో బహిరంగంగా చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, జడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, రంగాపురం వైఎస్సార్‌సీపీ నాయకులు ఓగ్గు జమలారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, రెడ్డిగూడెం పీఏసీఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్‌రెడ్డి, మండల పరిషత్ వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్సు, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బొలగాని తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతా యాత్రపై విమర్శలు తగవు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : పేద ప్రజల ఐక్యత కోసం ,ఏ రాజకీయ కోణం లేకుండా,పేదల నాయకత్వం కోసం మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ చేపట్టిన ఐక్యతా విజయ పథం యాత్ర గురించి గానీ ఆయన పై గాని అవాకులు చవాకులు మాట్లాడుతున్న వారికి తగిన బుద్ధి చెబుతామని దళిత మహా సభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్ కుమార్ ధర్మా , పలువురు ఎస్సీ బీసి మైనారిటీ నాయకులు హెచ్చరించారు. బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఒక పార్టీకి తొత్తుగా వ్యవహరించే జాడ శ్రవణ్ నిబద్ధత గా పనిచేసిన విజయ్ కుమార్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. న్యాయ మూర్తి గా పని చేస్తూ ఆయన ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందో అందరికీ తెలుసు అన్నారు. ఐఏఎస్ అధికారిగా విజయ్ కుమార్ దళిత బహుజన గిరిజన జీవితాల్లో వెలుగు లు నింపారని, అనేక సంస్కరణలు తెచ్చిన ఆయనకి,అమ్ముడు పోయే లక్షణం వున్న శ్రవణ్‌కు పోలిక ఎక్కడిది అని ప్రశ్నించారు. పేద ప్రజల ఐక్యత కోసం , పేదల నాయకత్వం కోసం చేస్తున్న విజయ్ కుమార్ యాత్ర కు మద్దతు తెలపాలి గాని ఇలా నోటికి వచ్చినట్టు మాట్లాడటం తగదన్నారు.శ్రవణ్ కుమార్ వల్ల దళిత బహుజన సమాజానికి ఎం ఒరోగిందో చెప్పాలని డిమాండ్ చేశారు.ఎరుకల, యానాది సమాజానికి ఎన్నో పథకాలు అమలు చేసిన ఘనత విజయ్ కుమార్ ట్రాక్ రికార్డ్ అని, బంక మట్టి తిని బ్రతికే గిరిజన లకు పౌష్టికాహారం అందించిన ఘనతకు ఆయనకు దక్కుతుంది అని అన్నారు.

26న ఆమ్ ఆద్మీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఈ నెల 26న ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు-సామాన్యుడి శంఖారావం సభ నిర్వహిస్తున్నామని ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ విజయవాడ పార్లమెంట్ ఇన్‌చార్జ్ కంభంపాటి కృష్ణ తెలిపారు. బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలు చూస్తుంటే చాలా దారుణంగా వున్నాయి అన్నారు. దాంతో దేశవ్యాంగా ఉన్న ప్రజలు ప్రయత్నామ్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ వైపు చూస్తున్నారు అని అన్నారు. తెలంగాణాలో ఎన్నికలలో పట్టుబడుతున్న డబ్బు చూసి ఆంధ్రప్రదేశ్ లో కూడా రానున్న ఎన్నికలలో ఇంతకంటే ఎక్కువగా డబ్బుతో ప్రలోభాలు గురిచేస్తారు అన్నారు.ప్రస్తుత రాజకీయాలపై విరక్తి చెందినవారు మార్పు కావాలి అనుకునేవారు. దేశ రాష్ట్ర భవిష్యతు బాగుండాలి అని కోరుకునేవారు ఈ సభకి రావాలి అని పిలుపు నిచ్చారు.ఈ నెల 26న కందుకూరి కళ్యాణమండపంలో 11వ ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ఇంచార్జ్ మణి నాయుడు, సీనియర్ నాయకులు పోతిన వెంకట రామారావు పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు ఫణిరాజ్,జిల్లా కన్వీనర్ కందుల పరమేశ్వరరావు పాల్గొన్నారు.

మెట్లు నిర్మించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్థానిక భవానిపురం బాల భాస్కర్ నగర్ రెండో వీధి కట్ట నుంచి పున్నమి ఘాట్ రోడ్డు మీదకి మెట్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని, మెట్లు నిర్మించేందుకు సహకారం అందించాలని జనసేన మైనార్టీ నాయకులు, నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ (ఐజా) కు అక్కడి స్థానిక ప్రజలు విన్నవించారు. బుధవారం మధ్యాహ్నం స్థానికుల విజ్ఞప్తి మేరకు గయాజుద్దీన్ ఆ ప్రాంతంలో పర్యటించారు. గతంలో కట్టమీద నుంచి మెట్లు కిందకు ఉండేవని, మెట్ల మీదనుంచి తమ రాకపోకలు సాగేవని స్థానిక ప్రజలు చెప్పారు. అయితే దాదాపు రెండేళ్ల క్రితం అక్కడి మెట్ల దారిని తొలగించారని నాటి నుంచి మెట్లు లేక పోవడంతో ఎగుడుదిగుడు రాళ్లపై నడవలేక మహిళలు, చిన్నారులు నానా ఇబ్బందులు పడుతున్నారని వారు గయాజుద్దీన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గయాజుద్దీన్ మాట్లాడుతూ కట్టపై నుంచి కిందకు మెట్లు లేకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తాను అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అయినా అధికారులు స్పందించకపోతే తన సొంత ఖర్చుతో మెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని ప్రకటించారు. అలాగే ప్రస్తుతం బాల భాస్కర్ నగర్ రెండో రోడ్డులో సిమెంటు రోడ్డు, సైడు కాలువలు వేస్తున్నారని, అయితే కాలవల కింద మంచినీటి పైపులైన్లు ఉండటం ఆందోళనకరమని అన్నారు. మంచినీటి పైపులైనులో మురుగునీరు కలవకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు సహకరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది తమ కాళ్లపై తాము నిలబడుతూ మరికొంత మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో అమలవుతున్న ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకునేలా చేయిపట్టి నడిపించాలని అధికారులు, బ్యాంకర్లుకు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. స్థానిక కలక్టర్ క్యాంపు కార్యాలయంలో కలక్టర్ అధ్యక్షతన 6వ జిల్లా సంప్రదింపుల కమిటీ(డీసీసీ), జిల్లాస్థాయి సమీక్షా కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశాలు బుధవారం జరిగాయి. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిపై చర్చించిన అనంతరం జిల్లాలో బ్యాంకింగ్‌కు సంబందించిన కీలక సూచికల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంలో భాగంగా సెప్టెంబర్ 30 నాటికి ప్రాధాన్య రంగానికి రూ.12,697 కోట్లు, ప్రాదాన్యతా రంగానికి రూ.36,226 కోట్లు రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ రంగాల్లో విభాగాల వారీగా రుణాల పంపిణీ లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమగ్ర కార్యాచరణతో చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఎంఎస్ ఎం ఈ రుణాలు 73 శాతం పంపిణీ పూర్తికాగా స్టాండప్ ఇండియా వంటి ముఖ్య పదకాలను సద్వినియోగం చేసుకునేలా యువతను ప్రోత్సహించాలన్నారు. అవసరమైతే ప్రత్యేక డ్రైవ్ చేపట్టి దరఖాస్తులను పరిష్కరించాలని, ఎస్సీ, ఎస్టీ మహిళలను పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా చేయడం ద్వారా ఆర్థిక అసమానతలను తగ్గించవచ్చన్నారు. రైతుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న వివిధ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా అవగాహన కల్పించాలన్నారు. విజయవంతంగా అమలవుతున్న వైఎస్ఆర్ రైతు భరోసా పథకం తరహాలో పీఎం కిసాన్ ద్వారా లబ్ధి పొందుతున్న రైతులు రుణాలు పొందేందుకు మండల వ్యవసాయ అధికారులు, బ్యాంకు మేనేజర్లు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. జగనన్న తోడు, ఏపీ టిడ్కో పథకాల దరఖాస్తులను తక్షణం పరిష్కరించి గడువులోగా రుణం మంజురయ్యేలా చూడాలన్నారు. రైతు భరోసా కేంద్రాలతో మ్యాప్ చేసిన బ్యాంక్ బ్రాంచులు బిజినెస్ కరస్పాండెంట్లు, ట్యాంకు మిత్రాల ద్వారా రైతులకు అవసరమైన సేవలు అందేలా చూడాలన్నారు. ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ ద్వారా సుస్థిర, సమతుల్య ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని, తద్వారా ఆర్థిక అసమానతలు, పేదరికం తగ్గుతుందని, ఇందుకు లక్ష్య సాధనకు ఆర్థిక అక్షరాస్యత ప్రాజెక్టు కార్యక్రమాలను పటిష్టంగా అమలుచేయాలన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కింద చేపట్టే కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసేందుకు కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్బీఐ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్, కెనరా, ఇండియన్, యూనియన్ బ్యాంక్‌ల సౌజన్యంతో కర్నూలుకు చెందిన సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ పర్మేషన్ భాగస్వామ్యంతో రూపొందించిన సమాచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం రహ్మాన్, డీసీసీ కన్వీనర్ శ్రీధర్, నాబార్డు డీడీఎం చౌసాల్కర్, ఎల్డీఎం ప్రియాంక, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి నాగమణెమ్మ, జిల్లా గిరిజన సంక్షేమాధికారి రుక్మాంగదయ్య, పరిశ్రమల అధికారి సుధాకర్, ఉద్యాన అధికారి బాలాజీ కుమార్, వివిధ బ్యాంకుల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

గుత్తేదారులకు బిల్లులు చెల్లింపుల్లో

నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వైకాపా ప్రభుత్వం గుత్తేదారులకు చెల్లింపుల విషయంలో అధికారులు అత్యుత్సాహంతో నిబంధనలకు విరుద్ధంగా అయిన వాళ్లకైతే ఒకలా, పరాయి వాళ్లకైతే మరోలా చెల్లింపులు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేతి మహేశ్వరరావు మండిపడ్డారు. బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మన వాళ్ళు అయితే ఒకలా మరొకరు అయితే ఒకలా వ్యవహరిస్తోంది.ఒకటి గొట్టిపాటి రవికుమార్ ను వైకాపా లో చేర లేదని అతని పై వ్యవహరించిన తీరు,రెండవది మేఘా కృష్ణారెడ్డికి వచ్చే సంవత్సరం కూడా బిల్లులు చెల్లిస్తామని హామీ ఇవ్వడంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు.కాగ్ చెప్పినట్లు కాకుండా మీరు ఇష్టానుసారంగా వ్యవహరించ దాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక్క పులివెందుల వారికి తప్ప మిగిలిన కాంట్రాక్టర్‌లకు బిల్లులు ఎందుకు చెల్లించలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా తెచ్చిన బ్యాంక్ లోన్ కోసం అప్పటి ఐఏఎస్ అధికారులు రాష్ట్రానికి వచ్చే అన్ని నిధులు బడ్జెట్‌లో ఆమోదం పొందాక నియామకాలు జరగాలి అన్న నియమాలను తుంగలో తొక్కారన్నారు. బ్యాంకులు కూడా ఎటువంటి ఆలోచన లేకుండా బ్యాంక్ అధికారులు గారంటీ లు చూసి అప్పులు ఇవ్వడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. గుత్తేదారుల పట్ల కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ కక్షపూరిత ధోరణి వైఖరితో ఉపాధి ఇచ్చే సంస్థలు మూతపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అస్మదీయ గుత్తేదారులకు బిల్లులు చెల్లింపు అంశంలో, భవిష్యత్తు బిల్లులకు సంబంధించిన గ్యారెంటీలు ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు. మూడు నెలల్లో ప్రభుత్వం మారితే రాబోయే ప్రభుత్వానికి సంబంధించిన గ్యారెంటీలు గుత్తేదారులకు ఏ విధంగా ఇస్తారన్నారు.ప్రభుత్వ అధికారులు,బ్యాంక్ అధికారులు భవిష్యత్తులో కోర్టులలో సమాధానం చెప్పవలసి ఉంటుంది,దానికి సంబంధించిన పర్యవసానాలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఛార్టర్డ్ అకౌంటెంట్స్ జొన్నల గడ్డ శ్రీనివాసరావు, పావులూరి ఖాజారావు,బొప్పన రాజశేఖర్ రావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, మంగళగిరి

ఓ.ఎస్ నెం. 118/2021

మిట్టశిల ఎలిశమ్మ -- ప్లైయింటిఫ్

మరియు

మిట్టశిల రాజావారు & ఇతరులు - డిపెండెంట్స్

టు :

1. మిట్టశిల రాజారావు తండ్రి రాజారత్నం హిందూ, వయస్సు 66సం॥లు రిటైర్డ్ రైల్వే ఉద్యోగి, రైల్వే క్వార్టర్స్, వెంకటేశ్వరపురం, పున్నమితోట, విజయవాడ టౌన్, కృష్ణా జిల్లా ప్రతివాది -1

పై దావాలోని మీరు ప్రతివాది-1 గా ఉన్నారు. శ్రీ కోర్టు వారు మీకు దావా సమన్లు జారీ చేయగా అందుకొనక కాలయాపన చేయుచున్నందువలన కోర్టు వారు పత్రికా ప్రకటన జారీ చేసియున్నారు. శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ది. 30-11-2023న శ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టునందు వాయిదా ఉన్నది. కావున మీరు స్వయముగా గాని లేదా మీ ఫ్లీడరు గారు ద్వారా గాని హాజరు కావలసినదిగా తెలియజేయడమైనది.

వాయిదా తేది. 30-11-2023

ప్రత్తిపాటి నవజీవన్, న్యాయవాది, ఎమ్.ఎ., ఎల్.ఎల్.బి., మంగళగిరి
సెల్ : 9989301351
తేది. 21.11.2023, స్థలము - మంగళగిరి

మంగళవారం చిత్ర బృందం సందడి

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : నగరంలో మంగళవారం చిత్ర బృందం సందడి చేసింది. ఈ చిత్రం గ్రామీణ వాతావరణం లో సాగే క్రైమ్ థ్రిల్లర్ మూవీ అని,చిత్రంలో అసభ్యకర సన్నివేశాలు ఏమీ లేవనీ ప్రముఖ నటి,ఆ చిత్ర కథానాయకురాలు పాయల్ రాజ్ పుత్ తెలిపారు.కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రమని...మంగళవారం టు కూడా త్వరలో సెట్స్ మీదకి రానుందనీ అమె చెప్పారు. మంగళవారం చిత్రం విజయోత్సవంలో భాగంగా విజయవాడ లోని ప్రముఖ హెూటల్లో చిత్ర బృందం సందడి చేసింది. ఈ సందర్భంగా ఆ చిత్ర కథానాయకురాలు పాయల్ రాజ్ పుత్ మీడియా సమావేశంలో మాట్లాడారు......ఈ చిత్రంలో నటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. చిత్రాన్ని ఎంతో చాలెంజింగ్ గా నటించాననీ అన్నారు. డైరెక్టర్ ఈ కథ గురించి చెప్పినప్పుడు శైలజ పాత్రలో నటించడానికి ఆలోచించాననీ...ఈ పాత్ర చేయడానికి చాలా గట్స్ కావాలన్నారు. ఈ చిత్రంలో తన క్యారెక్టర్ చేయడానికి మొదట తన తల్లి అనుమతించిందనీ... తాను చాలా సంతోషపడ్డాననీ చెప్పారు..గ్రామీణ వాతావరణం లో సాగే క్రైమ్ థ్రిల్లర్ మూవీ అని పేర్కొన్నారు.మహిళా ప్రేక్షకుల నుండి విశేష స్పందన రావడం చాలా సంతోషంగా ఉందన్నారు...ఈ చిత్రాన్ని బోల్డ్ మూవీ అనుకుంటున్నారనీ... ఈ సినిమా చూస్తే గాని సినిమా యొక్క విలువ తెలుస్తుందన్నారు.ఈ చిత్రంలో అసభ్యకర సన్నివేశాలు ఏమీ లేవని కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రమని తెలిపారు.మంగళవారం టు కూడా త్వరలో సెట్స్ మీదకి రానుందన్నారు. అనంతరంఅనంతరం డైరెక్టర్ అజయ్ భూపతి మాట్లాడుతూ ఆర్ఎక్స్ 100 తర్వాత అంతటి ఘనవిజయం ఈ చిత్రానికి లభించిందన్నారు.ఇందులో ప్రతి సన్నివేశం ఒక ట్విస్ట్ గానే ఉంటుందన్నారు.చిత్రం చివరి 40 నిమిషాలు ఉత్కంఠం కలిగించేలా చేస్తాయనీ... ప్రతి ఒక్కరికి ఒళ్ళు గగులు పొడిపించే సన్నివేశాలు ఉన్నాయనీ చెప్పారు.పాయల్ రాజ్ పుత్ ఈ చిత్రాన్నికి పిల్లర్ల నిలిచారనీ.. ఈ చిత్రాల్లో నటించడం ఆవిడ గట్స్ కి హేట్సాఫ్ చెబుతున్నాను అన్నారు.ఈ చిత్రంలో నటించిన నటులందరూ ఈ చిత్రానికి ప్రాణం పోశారన్నారు.లక్ష్మణ్ క్యారెక్టర్ చాలా విభిన్నంగా ఉంటుందన్నారు.తెలుగు రాష్ట్రాల ప్రజలు ఈ చిత్రాన్ని ఆదరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు విజయోత్సవ యాత్రను చేపట్టామన్నారు.ప్రతి థియేటర్లో ప్రేక్షకులు నుండి వస్తున్న స్పందనను మరువలేమన్నారు.మంగళవారం టు చిత్రాన్ని కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. విలేకరుల సమావేశంలో చిత్ర హీరో శరవన్ రెడ్డి, నటుడు శ్రీ తేజ్, కమెడియన్ లక్ష్మణ్, నిర్మాత సురేష్ వర్మ పాల్గొన్నారు.

ఆల్ ఇండియా పోస్టల్ టేబుల్ టెన్నిస్ టోర్నీ ప్రారంభం

- 25 రాష్ట్రాల నుంచి 150 మంది క్రీడాకారుల హాజరు

-ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ కల్నల్ వి రాములు

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : విజయవాడ పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో 39వ ఆల్ ఇండియా పోస్టల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ కల్నల్ వి రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగావి. రాములు మాట్లాడుతూ పోస్టల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరము ఆల్ ఇండియా స్థాయిలో స్పోర్ట్స్ ఈవెంట్స్ చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా 39వ ఆల్ ఇండియా పోస్టల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగిందని ఇవి ఐదు రోజులపాటు జరుగుతాయన్నారు. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల నుండి మెన్స్ టీమ్స్,

11 రాష్ట్రాల నుంచి ఉమెన్స్ టీమ్స్

సుమారు 150 మంది క్రీడాకారులు టోర్నీలో పాల్గొంటున్నారన్నారు.క్రీడాకారులను ఎంకరేజ్ చేసి ఉధేశంతో పోస్టల్ డిపార్ట్మెంట్ ఇటువమటి కార్యక్రమాలు చేపట్టడం జరుగిందన్నారు. ఉద్యోగ భర్తీ విషయంలో కూడా క్రీడాకారులకు ప్రత్యేక ప్రధాన్యత ఇవ్వటం జరుగుతుందని,స్పోర్ట్స్ కోటాలో దేశవ్యాప్తంగా 570 కాళీల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ చేశామని డిసెంబర్ 9వ ఆఖరి తేదీ అన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన క్రీడాకారులు సద్వినియోగ పరచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రీసన్ పోస్టాస్టర్ జనరల్ డి ఎస్ వి ఆర్ మూర్తి, పోస్టల్ సర్వీస్ డైరెక్టర్ (హెచ్ క్యూ) సందేశ్ మహాదేవప్ప, టోర్నీ పిఆర్ఓ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ డీమ్డ్ కి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

-దేశంలోనే అత్యుత్తమ పనితీరును కనబరిచిన యూనివర్శిటీగా కెఎల్ యు

-15 జాతీయ అవార్డులు సాదించిన కెఎల్ యు అద్యాపక బృందం

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : ఉత్తమ పనితీరును కనబరిచినందుకు గాను కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ ఖండాంతర ఖ్యాతిని సొంతం చేసుకుంది. బెస్ట్ ఫెర్ఫార్ మెన్స్ యూనివర్శిటీ గా ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కించుకుని 1500 జాతీయ స్థాయి విద్యాసంస్థల నడుమ తన సత్తా చాటిందని కెఎల్ యు వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ తెలిపారు. స్కిల్ విషయంలో తాము ఎక్కడా రాజీలేని కృషి చేయడం వలన తమ వర్శిటీ ఉత్తమ ఫలితాలను సాదించిందని అన్నారు. జాతీయ స్థాయిలో ఎడ్యుస్కిల్ అనే సంస్థతో కలిసి తాము పనిచేయడంతో ఎక్కువ మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడంలో తాము సక్సెస్ అయ్యామన్నారు. జాతీయ స్థాయిలో బెస్ట్ స్కిల్లింగ్ యూనివర్శిటీగా తమ వర్శిటీ గతంలోనే అవార్డులను సాదించిందన్నారు. తమ కెఎల్ యూనివర్శిటీ పేరును బుక్ ఆఫ్ ఆసియా రికార్డ్స్ లో నమోదు చేయడంతో పాటు తమ అద్యాపకులు అనేక మంది విద్యార్థులను నైపుణ్యంలో తీర్చిదిద్దడంలో విజయం సాదించడంతో ఉత్తమ అద్యాపకులుగా జాతీయ స్థాయిలో 15 అవార్డులను సాదించారని అన్నారు. ఈ అవార్డులను గోవాలో జరిగిన జాతీయ సదస్సులో ఎఐసిటిఈ తమ అద్యాపకులకు అందించినట్లు తెలిపారు.స్కిల్ డెవలప్ మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాధ్ మాట్లాడుతూ ఆన్ లైన్ డెవలప్ మెంట్ కోర్సులను తమ విద్యార్థులు క్షేత్ర స్థాయిలో చేయడానికి తమ అద్యాపకులు విశేష కృషి చేశారన్నారు. ఇప్పటి వరకు 19వేల 380 మంది విద్యార్థులు తమ వర్శిటీలోని స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులను పూర్తి చేయడం ద్వారా లబ్ది పొందారని అన్నారు. దీంతో జాతీయ స్థాయిలో సుమారు 15 వందల విద్యా సంస్థలు తమతో పోటీ పడినప్పటికీ తాము విద్యార్థులకు అందించిన స్కిల్ డెవలప్ మెంట్ తో అవార్డులను సాదించామన్నారు. ఈ అవార్డులతో పాటు దీంతో పాటు ఉత్తమ వైస్ చాన్సలర్ గా డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ఉత్తమ డీన్ గా స్కిల్ డెవలప్ మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాధ్ లు ఎంపిక కావడం పట్ల వర్శిటీలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, స్కిల్ డెవలప్ మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాధ్, కోఆర్డినేటర్ డాక్టర్ వి.వరప్రసాద్, అద్యాపకులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నీలో రైల్వే అధికారి డబుల్స్ విజేత

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ (ఎఐఎస్‌టిఎ)లో డబుల్స్ విజేతల ట్రోఫీని రైల్వే అధికారులు గెలుచుకున్నారు.ఈనెల 21న నర్సాపూర్ సబ్ కలెక్టర్ ఆఫీస్ క్లబ్‌లో జరిగిన ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్‌లో రైల్వే అధికారులు ట్రోఫీని అందుకున్నారు.ఈ ఓపెన్ టోర్నమెంట్‌లో 45 ఏళ్ల పైబడిన విభాగంలో అమరావతిలోని రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ అడిషనల్ రిజిస్ట్రార్ కె. రాజేంద్ర ప్రసాద్,పోలీస్ డిపార్ట్‌మెంట్ విభాగానికి చెందిన కె. వెంకటేశ్వర్లు వింటర్స్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు.రాజేంద్ర ప్రసాద్ అదనపు రిజిస్ట్రార్ కూడా గత 3 సంవత్సరాలలో అనేక టెన్నిస్ టోర్నమెంట్లలో అనేక ప్రశంసలు పొందారు.మూడు వయస్సుల సమూహాలలో పాల్గొనేవారు. 45, 55, 65 నర్సాపూర్‌లో జరిగిన ఆలిండియా సీనియర్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ ఓపెన్ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు.

అభ్యంతరాలు పరిష్కరిస్తున్నాం : కలెక్టర్



విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సంక్షిప్త ఓటర్ల జాబితా అభ్యంతరాలు, క్లైమ్‌లు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతీ వారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించే సమావేశంలో భాగంగా బుధవారం కలెక్టర్ స్థానిక కలెక్టరేట్‌లో ఓటర్ల జాబితాపై జరుగుతున్న వివిధ ప్రక్రియను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 27 తేదీన విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాపై డిసెంబర్ 9వ తేదీ వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు, మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదుకు ఫారం 6, 7, 8 దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ఆన్‌లైన్, అఫ్ లైన్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమీషన్ నిర్దేశించిన విధంగా డిసెంబర్ 26 నాటికీ పెండింగ్ లేకుండా అన్ని దరఖాస్తులను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో ఫారం 6కు సంబంధించి 2023 ఏప్రిల్ 15వ తేదీ నుండి నేటి వరకు వచ్చిన 87,649 దరఖాస్తులను విదారించి అంగీకరించిన 53,046 దరఖాస్తులను ఈ-రోల్‌లో అప్డేట్ చేశామన్నారు. ఇంకా 28 వేల 72 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, ఫారం 7కు సంబంధించి 83,700 దరఖాస్తులు రాగా వాటిలో 53 వేల 46 దరఖాస్తులు ఈ రోల లో అప్డేట్ చేయగా 28వల 72 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. పారం 8లో 1,83,606 దరఖాస్తులు రాగా వాటిలో 1,49,627 దరఖాస్తులను ఈ-రోల్ లో ఆప్డేట్ చేయగా 31,504 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. అన్ని దరఖాస్తులను బీఎల్‌వోలు, ఏఈఆర్వోలు, ఈఆర్వోలు పరిశీలిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలకు వివిధ కార్యకలాపాలు పర్యవేక్షించేందుకు నోడల్ అధికారుల నియామకం పూర్తి చేశామని, జిల్లాకు శ్రీధర్ రోల్ అబ్జర్వర్‌గా ఎన్నికల కమిషన్ నియమించినట్లు తెలిపారు. ఈ నెల 28న జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఈఆర్‌ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్‌ఎవో ఎస్వీ నాగేశ్వరరావు, ఏఏపీ, బీజేపీ, బీఎస్పీ, సీఎంపీ, ఐఎన్‌సీ, వైసీపీ, టీడీపీ ప్రతినిదులు పరమేశ్వరావు, గణేష్, వినోద్ కుమార్, డీవీ కృష్ణ, బానుకిశోర్, ఆంజనేయరెడ్డి, రమణారావు పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటలెజెన్స్‌తో అన్ని రంగాలు పరిపుష్టం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అర్టిఫిషయల్ ఇంటలెజెన్స్‌తో అన్ని రంగాలు పరిపుష్టం కానున్నాయని ఏపీ ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షులు ఆచార్య కే రామమోహనరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'రసాయనశాస్త్రంలో అర్టిఫిషియల్ ఇంటలెజెన్స్ పాత్ర, ప్రస్తుత ప్రగతి, రానున్న పరిస్థితులు' అంశంపై జాతీయ సదస్సును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభకు ఆచార్య కే రామమోహనరావు ముఖ్యఅతిథిగా హజరై సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంప్యూటర్స్‌తో అనుసంధానం కాని రంగం ఈ ప్రపంచంలో ఏది లేదన్నారు. ప్రపంచంలో అన్ని రంగాల్లో కంప్యూటర్స్ ప్రగతిపథంలో దూసుకుపోతున్నాయన్నారు. అన్ని రంగాలతో కంప్యూటర్స్ అనుసంధానమై సమాజానికి మరింత మేలైన సేవలందించేందుకు ఆయా సమాజాలు పాటుపడుతున్నాయన్నారు. అదే క్రమంలో అర్టిఫిషియల్ ఇంటలెజెన్స్ నేడు వేగంగా ముందుకు దూసుకువస్తుందని వివరించారు. రసాయనశాస్త్రంలో అర్టిఫిషియల్ ఇంటలెజెన్స్ ద్వారా వివిధ అంశాల్లో అనేక అద్భుతాలను సృష్టించే అవకాశముందని పలువురు వివరిస్తున్నారన్నారు. దీనిపై మరింత పరిశోధనలు జరగాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించినప్పుడు ప్రజలకు, సామాజిక వికాసానికి అవసరమైన అనేక ఆవిష్కరణలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. రెండు రోజుల సదస్సు ఫలప్రదం కావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. కృష్ణా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డీ.రామశేఖర్‌రెడ్డి, సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావులు కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం రీసెర్చ్ విభాగ డీన్ ఆచార్యఈ రంజిత్ తాపా, కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇంటస్ట్రియల్ రీసెర్చ్ (హైదరాబాద్) శాస్త్రవేత్త డాక్టర్ సురేందర్‌సింగ్, గీతం విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగ ఆచార్యులు డాక్టర్ అంక్‌సేన్ తదితరులు అయా సెషన్స్‌లో ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఐక్యూఏసీ కోఆర్టినేటర్ డాక్టర్ జీ కృష్ణవేణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ భాగ్యకుమార్, అధ్యాపకులు డాక్టర్ కిరణ్‌కుమార్, కేపీటీ విజయభాస్కర్, ఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ కోర్టు పేరిట కాసుల వేట : బేగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పంజా సెంటర్లో రహదారి వెంబడి ఫుడ్ కొట్టు ఏర్పాటు అంటూ కొందరు వైకాపా నేతలు కనికట్టుకు దిగుతుండడం...ఇందుకు పలువురి ఆశావహుల నుంచి లక్షల వసూళ్లకు పాల్పడటం పై విజయవాడ నగరం మున్సిపల్ కమిషనర్ తక్షణమే విచారణను చేపట్టాలని ఎంఎస్ బేగ్ నేడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఫుడ్ కోర్టు ఏర్పాటుకు అనుమతి ఉందో లేదో తెలియదు కానీ ఇక్కడ మాత్రం దుకాణాలు కేటాయిస్తామని కొందరు వైకాపా దళారులు బేరాలకు దిగుతున్నారని తెలిపారు. లక్షలు డిమాండ్ చేస్తూ ఇది నమ్మిన కొందరు ఆశావహులు ఇప్పటికే వైకాపా దళారులకు అడిగినంత మొట్ట చెప్పారనే ప్రచారం జరుగుతోందని బేగ్ పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ, మేయర్,డివిజన్ కార్పొరేటర్ల కోటా కింద మొత్తం 12 దుకాణాలకు బేరాలు జరిగినట్టు, లక్షలు చేతులు మారినట్టు ఇక్కడ ప్రచారం ఊపందుకుందన్నారు. .ఇక్కడ ఫుడ్ కోర్టు ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ కష్టాలు తప్పవన్నారు. నగర మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి అక్రమ వసూళ్ల పై విచారణ చేయాలని కోరారు.

అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌లో న్యాయనిర్ణేతగా సుధాకర్

విశాలాంధ్ర-హనుమాన్ జంక్షన్ : ఈ నెల 24, 25, 26 తేదీలలో విశాఖపట్నంలోని పోర్టు స్టేడియంలో జరిగే 19వ డబ్ల్యూకేఐ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2023 పోటీలలో భారతదేశం తరుపున కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌కు చెందిన టైగర్ పవర్ కిక్ బాక్సింగ్ అండ్ కరాటే స్కూల్ కోచ్ కట్టా సుధాకర్ న్యాయ నిర్ణేతగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ఏపీ న్యూ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు గ్రామ పెద్దలు అభినందించారు. భారతదేశంలో మొట్టమొదటిసారి 15 దేశాలు పాల్గొనడం సంతోషంగా ఉందని అలాంటి పోటీలలో తాను న్యాయ నిర్ణేతగా ఎంపిక అవ్వడం గర్వంగా ఉందని కోచ్ కట్టా సుధాకర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రోడ్డు ప్రమాదాల నివారణకు అసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. నగర ట్రాఫిక్ పోలీసు విభాగంతో స్థానిక నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ చాంబర్‌లో రోడ్డు ప్రమాదాల నివారణపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో రద్దీగా ఉన్న పలు ప్రాంతాలను గుర్తించి, ప్రయాణికుల సౌకర్యార్థం ట్రాఫిక్‌ని తగ్గించి ప్రమాదాల నివారణగా అవసమైన చర్యలు సూచించారు. వీఎంసీ ఎల్లప్పుడు రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంటుందని, ప్రజల శ్రేయస్సే ప్రధానమని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు, సదుపాయాల కల్పనకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏడీసీపీ ప్రసాద్, ఏసీపీలు వెంకటనారాయణ, రవికిరణ్, భాస్కర్, కృష్ణలంక సీఐ దుర్గారావు, వీఎంసీ డీసీపీ సిరస్‌రాయ్, ఈఈ ఏఎస్ఎన్.ప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్7 ఎఫ్ఐఎం సైబర్‌నైఫ్ రోబోటిక్ రేడియో సర్జరీ సిస్టమ్‌ను ప్రవేశ పెట్టిన అపోలో క్యాన్సర్ సెంటర్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆరోగ్య సంరక్షణలో మరో కొత్త శకానికి నాంది పలుకుతూ, అపోలో క్యాన్సర్ సెంటర్, చెన్నై దక్షిణాసియాలో మొట్టమొదటి సైబర్‌నైఫ్ ఎస్7 ఎఫ్ఐఎం రోబోటిక్ రేడియో సర్జరీ సిస్టమ్‌ని పరిచయం చేసింది. ఇందులో భాగంగా క్యాన్సర్, క్యాన్సర్ కాని కణితులకు ఖచ్చితమైన చికిత్సా విధానాన్ని అందిస్తోంది. సైబర్‌నైఫ్ సిస్టమ్ ప్రవేశం క్యాన్సర్ సంరక్షణ, టెక్నాలజీలో ఒక గొప్ప క్షణాన్ని సూచిస్తుంది. దక్షిణాసియాలో ఈ అద్భుతమైన టెక్నాలజీని ప్రవేశపెట్టిన మొట్టమొదటి సంస్థ అపోలో క్యాన్సర్ సెంటర్ అవడం ద్వారా, ఇది కొత్త మైలురాయిని చేరుకుంది.

అయ్యప్ప స్వామికి ఆరట్ ఉత్సవం

విశాలాంధ్ర-అవనిగడ్డ : అయ్యప్ప స్వామి వారికి ఆరట్ ఉత్సవాన్ని మణికంఠ పీటం ఆద్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. నాగమణికంఠ పీటం నిర్వాహకులు గురుస్వామి పుట్ట శ్రీను ఆద్వర్యంలో బుధవారం పీటం వద్ద నుండి అయ్యప్ప భక్తులు కోయ వేషాలు వేసుకుంటూ రంగులు చల్లుకుని తీన్‌మార్ డప్పులకు అనుగుణంగా నృత్యాలు చేసుకుంటూ గ్రామదేవత లంకమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్ళి అమ్మవారికి పూజలు నిర్వహించి ప్రధాన రహదారిలో ఆరట్ ఉత్సవం కేరళలో జరిగే మాదిరిగా నిర్వహించారు. 18 సంవత్సరాలు మాల ధరించి భక్తులు ప్రత్యేక వాహనాలపైన గుర్రం, ఒంటెల పైన ఊరేగింపు నిర్వహించారు. అవనిగడ్డలో 22 సంవత్సరాల క్రితం ఈ ఆరట్ ఉత్సవాన్ని నిర్వహించగా, పుట్ట శ్రీను గురుస్వామి ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాల ధరించి భక్తులతో పాటు, గురుస్వాములు, కన్యస్వాములు, అయ్యప్ప భక్తులు, సుబ్రహ్మణ్య, ఆంజనేయ, శివ, భవాని, వెంకటేశ్వర తో మాల ధరించి భక్తులు కొత్త పేట వద్ద గల కృష్ణానది వరకు అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ఊరేగింపుగా వెళ్ళి కృష్ణానదిలో పంచామృతాభిషేకాలతో స్వామి వారికి అభిషేకించి మండల నలుమూలల నుండి వచ్చిన భక్తులు నాగ మణికంఠ పీటం వద్ద సద్ది తీసుకోవడంతో మొత్తం మీద అయ్యప్ప శరణుఘోషతో అవనిగడ్డ దద్దరిల్లింది.

దివిసీమలో అప్పీలేట్ అధికారుల పేర్లు మారవు

విశాలాంధ్ర-అవనిగడ్డ : సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు తెలుసుకోవాలంటే అవనిగడ్డలోని ప్రభుత్వ కార్యాలయాలల్లో మాత్రం బదిలీ అయిన అధికారుల పేర్లే దర్శనం ఇస్తూ ఉంటాయి. సహాయ సాంఘీక సంక్షేమ అధికారి కార్యాలయం వద్ద సమాచార హక్కు చట్టం 2005 అప్పీలేట్ అధికారి పేరు కె సరస్వతి, ఉపసంచాలకులు సాంఘీక సంక్షేమ శాఖ కృష్ణాజిల్లా అని బదిలీపై వెళ్ళి 6 నెలలు అయిన బోర్డు పై మాత్రం అధికారులు నేటికి మార్చలేదు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా॥ ఇల్లా రవి బదిలీపై వెళ్ళి 2 సంవత్సరాలు గడిచినప్పటికి నేటికి ఇల్లా రవి పేరు మాత్రమే దర్శనం ఇస్తూ ఉంటుంది. ఇదే విధంగా అవనిగడ్డ మండలంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద బదిలీపై వెళ్ళిన అధికారుల పేర్లు మాత్రమే దర్శనం ఇస్తూ ఉంటాయి. సమాచార హక్కు చట్టం 2005కు మండలంలోని అధికారులు ఏ విధంగా తూట్లు పొడుస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు అప్పీలేట్ అధికారులు పేర్లను సూచించే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

చంద్ర కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న దివంగత సిటీకేబుల్ రిపోర్టర్ కళ్ళేపల్లి చంద్ర కుటుంబానికి పలువురు ఆర్థిక సాయం అందించారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో 5 వేల రూపాయల నగదు అవనిగడ్డ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాసరావుకు అందచేశారు. ఆర్ అండ్‌బి డిఇ వరలక్ష్మి 10 వేల రూపాయల నగదు, అవనిగడ్డ మండల ఉపాధ్యక్షులు పులిగడ్డ పిచ్చేశ్వరరావు 5 వేల రూపాయలు,మర్రిపాలెం ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ ఉషారాణి 2 వేల రూపాయలు, ఆర్ అండ్ బి ఉద్యోగి ఎం మోహన్‌రావులు 1000 ల నగదును శ్రీనివాసరావుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ దివి సారంగపాణి అయ్యంగార్, ప్రెస్‌క్లబ్ సభ్యులు కోట సుబ్బారావు, కోట యూరిగగారిన్, చందు శ్రీనివాసరావు, జె ఎస్ శాస్త్రి , అలపర్తి గోపాలకృష్ణ లతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఏపీఎంపీఏ నాయకుల ఆధ్వర్యంలో రూ.21వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-చల్లపల్లి : ఆర్థిక ఇబ్బందులతో చల్లపల్లి సిటీ కేబుల్ జర్నలిస్ట్ కళ్లేపల్లి చంద్ర ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో అతని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10లక్షలు ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఏపీఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర కోశాధికారి శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకటరమణ, జిల్లా ఇంచార్జి అల్లాడ ఆంజనేయులు, గుడివాడ ప్రెస్ క్లబ్ కార్యనిర్వాహక కార్యదర్శి తలశిల నాగేశ్వరరావు చల్లపల్లి వచ్చి చంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్ర కుటుంబానికి తమ యూనియన్ తరపున రూ.21వేలు ఆర్థిక సహాయాన్ని చంద్ర పిల్లలు హేమంత్, హరిణిలకు అందచేశారు. కార్యక్రమంలో ఏపీఎంపీఏ నాయకులు తాతినేని లీలాకృష్ణ, ఉప్పాల మోహనకృష్ణ, చల్లపల్లి విలేకరులు కుంపటి బాబూరావు, ఎస్. ఏ అహ్మద్, నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, ఎండీ.ఏ.కే.జిలాని పాల్గొన్నారు.

ఎన్ఏఎస్ఏ పోటీలకు వెళ్లే విద్యార్థులకు కిట్స్ పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ : నేషనల్ ఏరోనాటిక్స్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్(ఎన్ఏఎస్ఏ) పోటీలకు వెళుతున్న 45 మంది విద్యార్థులకు స్థానిక మారుతీనగర్‌లోని శ్రీచైతన్య పాఠశాల వారు కిట్స్ పంపిణీ చేశారు. చైతన్య విద్యాసంస్థలు ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఈ పోటీలకు విద్యార్థులను పంపటం విదితమే. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ఆర్ఆర్ కళాశాల భౌతికశాస్త్ర అధ్యాపకులు ఏ.ఆశీర్వాదం మాట్లాడుతూ ఇలాంటి పోటీలలో పాల్గొనటం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం పెరుగుతుందన్నారు. ప్రాజెక్టు వర్కు చేయటం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత వెలువడుతుందన్నారు. చైతన్య సంస్థల తోడ్పాటు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈజీఎం మురళీకృష్ణ, ఆర్ఐ రాజేష్‌బాబు, ప్రిన్సిపల్ సుజన, డీన్ మీనాచారి, సి.ఇన్‌చార్జ్ పవన్ పాల్గొన్నారు.